## ప్రసంగము 5

# వెనక్కు వెళ్ళడం ద్వారా ముందుకు వెళ్ళడం

## (హోషేయ 14)

నశించుపోవు దేశంతో హోషేయ మాట్లాడాడు. దేవుడు ఇశ్రాయేలు మీద వ్యాజ్యెం వేశాడు (4:1) వారు అన్ని పాపముల విషయంలో దోషులైయున్నారు. వారి పాపములకు ప్రతిఫలంగా దేవుడు వారికి తీర్పు నిచ్చాడు: వారు నాశనం కావాలి. తన ప్రజలు నశించడం దేవునికి ఇష్టంలేదు, ఎందుకంటే ఆయన వారిని ప్రేమిస్తున్నారు, అంతేకాదు, భవిష్యత్తులో ఇశ్రాయేలు ఎంతో ఆశీర్వదించబడుతుందని హోషేయ గొప్ప నిరీక్షణను యిచ్చారు.

ఇశ్రాయేలు మీద తీర్పు ఇయ్యబడినను, ప్రజలు ఒక్క పని చేస్తే అది రద్దు చేయబడుతుందని హోషేయ చెప్తున్నాడు. ఆదే, పశ్చాత్తాపపడడం, పశ్చాత్తాపమే హోషేయ 14వ అధ్యాయం యొక్క ముఖ్య ఉద్దేశము. "ఇశ్రాయేలూ, నీ పాపము చేత నీవు కూలితివి గనుక నీ దేవుడైన యెహోవా తట్టుకు తిరుగుము" (14:1) అన్న మాటలతో అధ్యాయం ప్రారంభమవుతుంది.

హోషేయ యొక్క పశ్చాత్తాపపు పిలుపు వెనుక్కు తిరుగమనే పిలుపు, ఇశ్రాయేలు వెనుక్కు తిరిగితే, దేవున్ని మాత్రమే ఆరాధించితే, అది ముందుకు వెళ్ళగలుగుతుంది, వారిదివరకున్న దారి నుండి వెనక్కు తిరిగితే వారు ముందుకు సాగగలరు.

ఇది అర్థ మవుతుందా? ఇక్కడొక ఉదాహరణను చూడండి. ఒకవేళ నేను ఎక్కడికయినా వెళ్తూ, దారి తప్పి మరో దారిలో వెళ్తే నా గమ్యానికి చేరుకునేందుకు నేను వెనక్కు తిరగాలి, ఒక సారి నేను నా కుటుంబంతో కలిసి దక్షిణ రాష్ట్రం నుండి ఉత్తర రాష్ట్రనికి వెళ్తూ మార్గమధ్యంలో రాత్రివేళ తినేందుకు ఒకచోట ఆగాము. తిన్న తర్వాత, దారి మర్చి పోయి పెద్ద రోడ్డు ఎక్కి ఉత్తరానికి బదులు దక్షిణానికి తప్పుడు మార్గంలో వెళ్ళాము. ఆ దారిలో ఇరవైమైళ్ళు వెళ్ళేందుకు వెనక్కు తిరిగాము.

అదేవిధంగా ఆత్మీయ జీవితంలోనూ మనం దారి తప్పవచ్చు. అప్పుడు మనం వెనక్కు తిరగాలి లేదా రక్షణలో ముందుకు సాగేందుకు పశ్చాత్తాపపడాలి.

ఇశ్రాయేలును వెనక్కు తిరగనున్న హోషేయ యొక్క సవాలును చూద్దాము, తరువాత పాఠన్ని మనకు ఎలా అన్వయించుకోవాలో చూద్దాము.

### ఇశ్రాయేలుకు వెనక్కు తిరగాల్సిన అవసరత

ఇశ్రాయేలు పశ్చాత్తాప విషయమై మనం మూడు ప్రశ్నలు అడగాలి.

### ఎందుకు ఇశ్రాయేలు పశ్చాత్తాపపడాలి?

మొదటిగా, ఇశ్రాయేలు ఎందుకు పశ్చాత్తాపపడాలో చూద్దాము. దీనికి జవాబు స్పష్టంగా ఉంది:

> ఇశ్రాయేలు, నీ పాపము చేత నీవు కూలితివి గనుక నీ దేవుడైన యెహోవా తట్టుకు తిరుగుము (14:1).

ఇశ్రాయేలు ఎందుకు తిరగాలంటే, అది పాపంచేసింది. ఇశ్రాయేలు యొక్క పాపములను హోషేయ తన గ్రంథంలో జాగ్రత్తగా పొందుపరిచాడు: విగ్రహాలను ఆరాధించడం ద్వారా ఇశ్రాయేలు దేవునికి విశ్వాసఘాతకురాలైంది. అలాగే తోటివారి యెడలను వారు పాపం చేశారు, వారు వృద్ధి నొందిన తరువాత ఆత్మీయంగా చనిపోయారు, వారు తమ పాపముల నుండి తిరిగి పశ్చాత్తాపపడి, దేవునివైపు తిరిగాలి. అన్ని కాలాల్లోనూ ప్రజలు పాపం చేసినప్పుడు దేవుడు పశ్చాత్తాపాన్నే కోరుతున్నాడు.

**ఇశ్రాయేలు ఎలా పశ్చాత్తాపడాలి?**

ఇశ్రాయేలు విషయంలో పశ్చాత్తాపపడడం ఎలా? వారు నిజంగా పశ్చాత్తాపపడాలంటే వారు ఏం చేయాలి? "మాటలు సిద్ధపరచుకొని యెహోవా యొద్దకు తిరుగుడి" (14:2) అని దేవుడు చెప్తున్నాడు.

ఏ మాటలు? ఏదో ఒక మాటలు కాదు. నిజాయితీలేని మాటలు అవసరం కాదు. వారు దేవుని యొద్దకు తిరిగి వచ్చినప్పుడు ఆయన వినాలనుకుంటున్న మాటలు ఇవే:

*పాపపు ఒప్పుకోలు మాటలు.* ఇశ్రాయేలు పశ్చాత్తాపంలో దేవుని యొద్దకు తిరిగి వచ్చినప్పుడు వారు తమ పాప విషయమై ఆయనకు సంజాయిషీ ఇవ్వకూడదు. వారు తమ పాపాన్ని దేవున్ని త్రోసివేయకూడదు, వారు క్షమించబడాలంటే పాపాన్ని ఒప్పుకోవాలి.

*క్షమాపణను కోరే మాటలు.* క్షమాపణ కోసం ఇశ్రాయేలీయులు దేవున్ని వేడుకోవాలి, అలాగే వారు క్షమాపణ పొందనర్హులన్న భావంతో వారు అడుగకూడదు, వారిని ఆయన "కృపతో" కనికరించేలా వారు వేడుకోవాలి (14:2). వారికి విమర్శ కాదు గాని, దయ అవసరం అనాథల యెడల దయచూపు దేవునికి వారిలా క్షమాపణ కోరాలి.

*స్తుతినర్పించే మాటలు.* ఇశ్రాయేలు దేవుని క్షమాపణను ఆశిస్తుండగా ఆయనకు అది స్తుతి అర్పణను వాగ్దానం చేయాలి (14:2). ఇశ్రాయేలీయులు ఎర్రసముద్రం తూర్పువైపున నిల్చుని వారి విడుదలకై దేవుని స్తుతించిన విధముగా (నిర్గమకాండము 15) మన శ్రమల నుండి విమోచించిన దేవుని మనం స్తుతించాలి. అలాగే, ఇశ్రాయేలీయులు దేవుని తట్టు తిరిగి క్షమాపణను వేడుకున్న తరువాత, వారి విడుదలకై ఆయన్ను స్తుతించేందుకు తీర్మానం చేసుకోవాలి.

*ఉజ్జీవమునకై తీర్మానపు మాటలు.* వారు అనుకున్న పశ్చాత్తాప స్వభావం గురించి 14:3లో కనబడినట్లు ఈ అధ్యాయంలో ఎక్కడా, ఇంకా చెప్పాలంటే బైబిల్లో ఎక్కడా కనబడదు, పశ్చాత్తాపం లేదా దేవుని తట్టు తిరగడంలో ఏముంటుంది? ఇందులో వ్యక్తి మారడం ఉంటుంది, ఇందులో పాపక్రియలను విడచి దేవుని చిత్తాన్ని చేయడం ఉంటుంది,

ఇశ్రాయేలు విషయంలో దేవుని ప్రజలు ఏం చేయాలో చెప్పబడింది. (1) అష్షూరీయులు వారిని రక్షించలేరని వారు గ్రహించాలి. అందుకని వారికమీదట అష్షూరు లేదా ఇతర అన్యదేశములతో వారు సంధిచేసుకోకూడదు. (2) వారు తమను తాము రక్షించుకొనలేరని వారు గ్రహించాలి, అందుకని వారు గుర్రములు ఎక్కి వాటిని నమ్మి ధైర్యం తెచ్చుకుని శత్రువులతో పోరాడేందుకు యుద్ధమునకు వెళ్ళకూడదు, దేవుని మీద ఆధారపడడమును వారు నేర్చుకోవాలి. (3) ఇతర దేవతలు తమను రక్షించలేరని వారు గుర్తించాలి, అందుకని వారిక మీదట అన్య అసత్య దేవతలను ఆరాధింపకూడదు గాని వారిని రక్షించే దేవున్ని

మాత్రమే వారు ఆరాధించాలి (14:3).

హృదయ పశ్చాత్తాపం పరివర్తనకు నడిపిస్తుంది, పశ్చాత్తాపపడేందుకు ఒకరు తన పాప క్రియలను విడచిపెట్టలి.

**ఇశ్రాయేలు పశ్చాత్తాపపడేందుకు ఎలాంటి ప్రోత్సాహం కారణమయ్యింది?**

దేశం పశ్చాత్తాపం పడాలని హోషేయ ఎలా ప్రోత్సహించాడు? ఇశ్రాయేలు దేవుని తట్టు తిరిగేందుకు అతడు అందించిన విషయాలేంటి? ఇశ్రాయేలు దేవుని వైపు తిరిగేందుకు ఎన్నో విషయాలు దోహదపడ్డాయి, అవి హోషేయ 14 మిగతా భాగంలో కనబడతాయి.

*మొదటిగా, వారు పశ్చాత్తాపపడేందుకు కారణముంది. ఎందుకంటే, దేవుడు కరుణామయుడు కాబట్టి వారు ఖచ్చితంగా పాపక్షమాపణ నొందుతారు (14:3, 4).* ఆయన తండ్రిలేని వారికి వాత్సల్యం చూపువాడు, కృప చూపువాడు అన్న సత్యం వారు పశ్చాత్తాపపడి ఆయన వైపు తిరిగేందుకు దోహదం చేసింది. నిజముగా పశ్చాత్తాపపడు వారిని ఆయన ఎల్లపుడూ క్షమిస్తాడు. ఇశ్రాయేలు నిజముగా పశ్చాత్తాప పడితే ఆయన వారి "విశ్వాస ఘాతకాన్ని గుణపరచి" వారిని "మనస్ఫూర్తిగా ప్రేమిస్తాను" అంటున్నాడు. ఆయన కోపము "చల్లారిపోతుంది."

*రెండవదిగా, వారు పశ్చాత్తాపపడేందుకు ప్రోత్సహించబడాలి. ఎందుకంటే వారలా చేస్తే ఆయన ఇశ్రాయేలును ఎంతో ఆశీర్వదిస్తాడు (14:5, 6).* దేవుడు ఇశ్రాయేలును ఎలా ఆశీర్వదిస్తాడన్న విషయాన్ని వివరించేందుకు హోషేయ అలంకారములను వాడాడు, దేవుడు ఇశ్రాయేలునకు మంచువలె ఉంటాడు, "ఇశ్రాయేలు తామర పుష్పము పెరుగునట్లు వృద్ధి పొందునట్లు" లెబానోను పర్వతం మీద దాని వేళ్లు స్థిరపడునట్లు ఆయన వారికి నీరుగా ఉంటాడు, వారు ఒలీవచెట్టువలె సౌందర్యం కలిగి, లెబానోను వలె సువాసన కలిగి యుంటారు. మరో విధంగా చెప్పాలంటే ఇశ్రాయేలు వృద్ధి కలిగి యుంటుంది.

*మూడవదిగా, ఇశ్రాయేలు ద్వారా ఇతర దేశములు ఆశీర్వదించబడతాయి (14:7).* "అతని నీడలో నివసించువారు" అన్నది ఇశ్రాయేలును గాక ఇతరులను అనగా ఇశ్రాయేలు పొరుగువారు, అన్యదేశములను సూచిస్తుంది. ఇశ్రాయేలు పొరుగున నివసించువారు ఇశ్రాయేలు సమీపాన ఉండుటచేత ఆశీర్వదించబడతారు.

*నాల్గవదిగా, ఇశ్రాయేలు యెడల దేవుని ప్రేమ, శ్రద్ధ దాన్ని పశ్చాత్తాపానికి నడిపిస్తుందని దేవుడు చెప్తున్నాడు (14:8).* ఆయన దేశమును పిలుచు మాటలు వారి యెడల తన హృదయ వేదనను తెలియజేస్తున్నాయి: "ఓ ఎఫ్రాయిమూ!" తరువాత "బొమ్మలతో నాకిక నిమిత్తమేమి?" (14:8) అని ప్రశ్నిస్తున్నాడు, అనగా "విగ్రహాలను పూజించడం అనేది నాకు విరుద్ధమైనది అటువంటి ఆలోచన నా ప్రజలు ఆలోచించకూడదు" అని అర్థం తరువాత ఇశ్రాయేలు సమృద్ధికి, వృద్ధికి విగ్రహములు గాక, ఆయనే కారణము అని చెప్తున్నాడు. "నేనే ఎఫ్రాయిమును గూర్చి విచారణ చేయుచున్నాను. నేను చిగురుపెట్టు సరళ వృక్షము వంటి వాడను, నా వలననే నీకు ఫలము కలుగును" (14:8). విగ్రహారాధన అనేది దేవుని స్వభావానికి విరుద్ధం గనుక, దేవుడే ఇశ్రాయేలును ఆశీర్వదించువాడు గనుక ఇశ్రాయేలు పశ్చాత్తాపపడకూడదా? వారు దేవుని తట్టుకు తిరిగకూడదా?

*ఐదవదిగా, హోషేయ సందేశమునకు లోబడడం జ్ఞానయుక్తమని ఇశ్రాయేలు గ్రహించి*

*పశ్చాత్తాపపడాలి.* 14:9లో ఇదే విషయాన్ని చూస్తున్నాము, ఇది ఈ అధ్యాయమునకే గాకుండా గ్రంథమంతటికి ముగింపు. తన సందేశమును అర్థంచేసుకున్న వారు జ్ఞానులు అని హోషేయ వ్రాస్తున్నాడు, ఎందుకు? ఎందుకంటే "యెహోవా మార్గములు చక్కనివి" అనగా హోషేయ దేవుని మార్గములను అందించాడు, నీతిమంతులే అందులో నడుస్తారు. దేవుని ప్రజలను పశ్చాత్తాపానికి హోషేయ నడిపించాడు కాబట్టి, హోషేయ సందేశమును వారు గ్రహిస్తే వారు నీతిమంతులు, అలాగే జ్ఞానులు, వారు పశ్చాత్తాపపడేందుకు ఇదే మంచి కారణం.

## మనం వెనుదిరుగవలసిన అవసరత

హోషేయ 14 సందేశాన్ని మనమీనాడు ఎలా అన్వయించగలం? మనమూ పశ్చాత్తాపపడి దేవుని వైపు తిరగాలి, తన శ్రోతలను పశ్చాత్తాపపడమని కోరిన చివరి ప్రవక్త హోషేయనే కాదు. పాత నిబంధన ప్రవక్తల ముఖ్య ఉద్దేశములలో పశ్చాత్తాపం ఒకటి, క్రొత్త నిబంధనలో బాప్తిస్మమిచ్చు యోహాను పశ్చాత్తాపాన్నే ప్రకటించాడు (మత్తయి 3:1, 2; లూకా 3:3). యేసు క్రీస్తు తన శ్రోతలను పశ్చాత్తాప పడమని పిలిచాడు.

> యోహాను చెరపట్టబడిన తరువాత–యేసు కాలము సంపూర్ణమైన్నది; దేవుని రాజ్యము సమీపించియున్నది; మారు మనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు గలిలయకు వచ్చెను (మార్కు 1:14, 15).

అన్నిటి కంటెను ఆయన యొక్క పశ్చాత్తాప పిలుపు సందేశముకు ఆయన్ను ప్రవక్తగా గుర్తించేలా చేసింది. పశ్చాత్తాపం అనేది మొదటి శతాబ్దపు బోధకులకు ప్రధాన అంశము (అపొస్తలుల కార్యములు 2:38; 8:22; 17:30). ఇశ్రాయేలు పశ్చాత్తాప విషయంలో ఇదివకురకు మనం అడిగిన ప్రశ్నలనే మన విషయంలోనూ అడుగుదాము.

### మనం ఎందుకు పశ్చాత్తాపపడాలి?

మనం ఎందుకు పశ్చాత్తాపపడతాము? ఇశ్రాయేలు ఏ కారణం చేతనయితే పశ్చాత్తాపపడుటకు పిలువబడిందో మనమూ అదే కారణము చేత అనగా మనం పాపులము కాబట్టి పశ్చాత్తాపపడాలి, అందరూ పాపము చేసియున్నారు (రోమా 3:23). మనం క్రైస్తవులము కాక ముందు పాపం చేయడమే గాకుండా, క్రైస్తవులమయ్యకనూ పాపం చేశాము (1 యోహాను 1:8–10) కాబట్టి ఇశ్రాయేలు వలెను మనమూ పశ్చాత్తాపపడాలి.

### మనం ఎలా పశ్చాత్తాపపడతాము?

మనం ఎందుకు పశ్చాత్తాపడినయెడల మనకు ఏం అవసరము? ఇశ్రాయేలు ముందున్న విషయాలే మనకూ అవసరము!

*మనలను మనం క్షమించుకోకుండా మనం పాపులమని* గుర్తించి. *మనం పాపం చేశామని ఒప్పుకోవాలి* (1 యెహోను 1:9).

*క్షమాపణ కోరుతూ దేవుడొక్కడే* మనలను రక్షింపగలడని నమ్ముతూ (అపొస్తలుల కార్యములు 4:12) ఆయన వైపు మనం తిరగాలి. క్షమాపణ కోరుతూ ఆయన కృపమీదనే మనం ఆధారపడాలి (లూకా 18:13). మనం పాపులము కాబట్టి మనం క్రైస్తవులము

కావాలనుకున్నా లేదా క్రైస్తవులమైనా రక్షణకు అర్హులము కాము కాబట్టి ఆయనను క్షమాపణ వేడుకోవాలి.

*మన పాపముల నుండి మనం వెనుదిరగాలి.* మనం పాపం చేయడం మానివేయాలి. మనం ఏ పాపం చేస్తున్నా దాన్ని ఆపివేయాలి. ఎవరైనా క్రైస్తవ భార్య లేదా భర్త తన భాగస్వామి పట్ల దూషకుడుగా ప్రవర్తిస్తే అట్టి అభ్యాసం మానాలి. ఎవరైనా వ్యభిచార పాపములో ఉంటే మానివేయాలి. ఎవరైనా సోదరుడు లేదా సోదరి సంఘముగా కూడుకొనుటకు మానివేస్తే వారు దాని నుండి మారాలి. ఎవరైనా దేవుని కంటే ప్రధానముగా దైన్నేనా ఉంచి విగ్రహారాధన చేస్తుంటే దాన్ని మానివేయాలి. పాపము చేయకూడదు అన్న తీర్మానమే పశ్చాత్తాప సారాంశము.

*మనం క్షమించబడినప్పుడు దేవున్ని స్తుతించేందుకు మన హృదయాలను కుమ్మరించాలి* (హెబ్రీయులకు 13:15). కృపగలిగిన దేవుని చేత క్షమించబడినప్పుడు. మన జీవితమంతయు దేవున్ని స్తుతించేందుకు తీర్మానించుకోవాలి.

**మనం పశ్చాత్తాప పడేందుకు ఏది మనల్ని ప్రోత్సహిస్తుంది?**

మనం పశ్చాత్తాప పడేందుకు ప్రోత్సహించేది ఏదయినా దేవుడు మనకు ఇస్తున్నాడా? అవును దేవుని కృప, ప్రేమ, దయ మనం పశ్చాత్తాపం పొందేందుకు ప్రోత్సహిస్తుంది (రోమీయులకు 2:4; 2 పేతురు 3:9). మనం పశ్చాత్తాప పడేందుకు దేవుడిచ్చిన వాగ్దానాలూ కారణమవుతాయి, ఇవి ఇప్పటి జీవితానికి, రోబోవు జీవితానికి చెందినవి (మార్కు 10:29–31). మనం మార్చబడితే, మన ద్వారా ఇతరులు ఆశీర్వదించబడతారు కాబట్టి మనం పశ్చాత్తాపపడాలి. మనం పశ్చాత్తాపపడాలి ఎందుకంటే ఇది జ్ఞానయుక్తమైన నిర్ణయం.

**ముగింపు**

హోషేయ 14వ అధ్యాయపు అధ్యయనాన్ని ముగించబోవుతుండగా, హోషేయ మాటలనుజాగ్రత్తగా పరిశీలిద్దాము:

> ఇశ్రాయేలూ, నీ పాపము చేత నీవు కూలితివి గనుక నీ దేవుడైన యెహోవా తట్టుకు తిరుగుము (హోషేయ 14:1).

ఒక్క సారి ప్రవక్త సందేశాన్ని ఇప్పటి కాలానికి అన్వయించడం కష్టం అవుతుంది. అయితే హోషేయ 14 యొక్క సందేశం అన్వయించుటకు కష్టం కాదు. 14:1 సందేశాన్ని మనకు అన్వయించుకోలేమా? "ఇశ్రాయేలూ, నీ పాపము చేత నీవు కూలితివి గనుక నీ దేవుడైన యెహోవా తట్టుకు తిరుగుము." మనమందరము పాపము చేసి కూలియున్నాము (రోమీయులకు 3:23). "ఇశ్రాయేలు" స్థానంలో మన పేర్లను సరిగ్గా పెట్టుకోవచ్చు. అప్పుడెలా ఉంటుంది? "అమెరికా దేశమా, నీ పాపము ..."; "భారత దేశమా, నీ పాపము చేత ..."; "ఇటలీ దేశమా, నీ పాపము చేత ... ." దీన్ని మరింత వ్యక్తిగతంగా అన్వయింపవచ్చు: "అమెరికా జాతీయుడా ... తిరుగుము" "భారతీయుడా ... తిరుగుము" "ఆఫ్రికా దేశస్థుడా ... తిరుగుము." దీని సందేశాన్ని మరింత వ్యక్తిగతంగా అన్వయిస్తే: "సుబ్బారావూ ... తిరుగుము"; "సుశీలమ్మా ... తిరుగుము"; "సయ్యద్ జానే ... నీ దేవుడైన యెహోవా తట్టు తిరుగుము."

ప్రతి వ్యక్తి ఈ వాక్యములో తన పేరును పెట్టుకోవచ్చు, తన పేరు ఏమైనా సరే: "... నీ పాపము చేత నీవు కూలితివి గనుక ఓ ____________ నీ దేవుడైన యెహోవా తట్టుకు తిరుగుము." పాపం చేసిన వారు, పశ్చాత్తాపపడుటను వారి గురించి ఈ వాక్యం సరిగ్గానే చెప్పిందా? అలా అయితే దీని విషయమై మనం ఏం చేయాలి? రక్షణ నొందుటకు మనం దేవుని వైపు తిరుగాలి. "జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువారు ... కీడు నుండి తొలగి మేలు చేయువలెను" (1 పేతురు 3:10, 22; చూడండి కీర్తనలు 34:14).